ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబంతో గడపాలి

సీపీ సీవీ ఆనంద్.. 19 మంది సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

ఉద్యోగ విరమణ పొందిన పోలీసులతో సీపీ సీవీ.ఆనంద్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 28(నమస్తే తెలంగాణ):హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగో విరమణ పొందిన 19 మంది పోలీస్ అధికారులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ శుక్రవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.సీసీఎస్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సీవీ.ఆనంద్ మాట్లాడుతూ.. తాను ప్రతి రిటైర్‌మెంట్ ఫంక్షన్‌కు హాజరవుతానని, ఎందుకంటే ఇన్నేళ్లు సర్వీసులో ఉన్నవారు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంలో వారికి కృతజ్ఞతలు తెలుపడం తన బాధ్యత అన్నారు. ఉద్యగో విరమణ పొందిన తర్వాత కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పోలీసుశాఖలో ఈ ఉద్యోగుల సేవలు మరపురానివన్నారు. ఉద్యగో విరమణ పొందిన వారిలో ముగ్గురు ఎస్ఐలు, 13 మంది ఆర్ఎస్ఐ, ఏఎస్ఐలు, ముగ్గురు హెడ్‌కానిస్టేబుల్స్ ఉండగా.. వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సొసైటీ తరపున సీపీ ఆనంద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధక్షుడు నల్లశంకర్‌రెడ్డి, మహ్మద్ ఆసిఫ్‌ఖాన్, నవీన్ కుమార్, జీఎంఎస్ విక్టర్, రత్నకుమారి, ఏఎస్‌డీ శాంతి, ఎం.కేశవ్, లక్ష్మణ్‌కుమార్, వినీత్, అప్పలసూరి, జనార్దన్‌రెడ్డి, శ్రీశైలంతో పాటు సిటీ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రయాగ్‌రాజ్‌లో గది ఇప్పిస్తామంటూ సైబర్ మోసం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళాకు వెళ్లాలనుకున్న వ్యక్తికి గది ఇప్పిస్తానంటూ నమ్మించి మోసం చేసిన సైబర్ నేరగాడిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్‌లో నివాసం ఉంటున్న వీవీకే.రమణ ప్రసాద్ అనే వ్యక్తి కుటుంబంతో సహా ప్రయాగ్‌రాజ్ వెళ్లాలనుకుని వసతి కోసం ఫిబ్రవరి 11న ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తుండగా ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి దర్శన్ అనే హోటల్‌కు సంబంధించిన వివరాలు కనిపించాయి. ఉత్తరప్రదేశ్ టూరిజం కార్పొరేషన్‌కు చెందిన హోటల్ అని ఉండటంతో ఫోన్ చేయగా.. శ్రీకాంత్ అనే వ్యక్తి లైన్లోకి వచ్చాడు. ఫిబ్రవరి 15న తాము అక్కడికి చేరుకుంటామని చెప్పగా.. రెండు రూమ్‌లు సిద్ధంగా ఉన్నాయని నమ్మబలికాడు. రూ.30,500 చెల్లించాలని క్యూఆర్ కోడ్ పంపించాడు. గదులు బుక్ అయ్యాయని మెసేజ్ పంపించాడు. కాగా, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ దర్శన్ హోటల్‌కు వెళ్లగా.. వారి పేర్లమీద ఎలాంటి రూమ్ బుకింగ్ కాలేదని తేలింది. శ్రీకాంత్ అనే వ్యక్తి ఎవరో తమకు తెలియదని నిర్వాహకులు చెప్పారు. దీంతో వేరే హోటల్‌లో గదులు తీసుకున్న రమణ ప్రసాద్ తాము మోసపోయినట్లు గుర్తించారు. బాధితుడు శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమ్మించి.. నట్టేట ముంచి..!

సిటీలో పెరుగుతున్న ఆర్థిక నేరాలు

- ఏటా 10 శాతం పెరుగుదల
- చిట్టీలు, పెట్టుబడులకు సంబంధించిన మోసాలే ఎక్కువ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : ఏపీలోని అనంతపురం జిల్లాకు చెందిన పుల్లయ్య ఉపాధి కోసం హైదరాబాద్ బీకేగూడకు వచ్చాడు. కూలీపని చేసుకుంటూ చిట్టీల వ్యాపారం మొదలుపెట్టాడు. మొదట్లో అందరికీ రంచన్‌గా డబ్బులు ఇచ్చి నమ్మకం కూడ బెట్టాడు. ఆ తర్వాత పెద్ద ఎత్తున చిట్టీలు నడుపుతూ రూ.100కోట్ల వరకు వసూలు చేశాడు. తన దగ్గర చిట్టీ ఎత్తిన వారికి ఆ సొమ్ము ఇవ్వకుండా అందుకు వడ్డీ అధికంగా ఇస్తూ నమ్మించాడు. సుమారు 700 మంది పుల్లయ్య మాయలో పడి చిట్టీ డబ్బులు కట్టడం, ఎత్తిన సొమ్ము అతడికే పెట్టుబడిగా ఇవ్వడం చేశారు. చివరకు డబ్బులు అడిగే సమయానికి పుల్లయ్య కుటుంబ సభ్యులతో సహా పరారయ్యాడు.

రాత్రికి రాత్రే లక్షాధికారి అయిపోవాలి.. కష్టపడకుండానే జేబులు నిండాలి. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచన. ఇది ప్రస్తుతం నగరంలో చాలా మంది మోసపోవడానికి కారణమవుతున్నది. గ్రేటర్‌లో ఈ మధ్య కాలంలో ఆర్థిక నేరాలు పెరగడానికి ఈ ధోరణే కారణమని తేలింది. తేలిగ్గా డబ్బు సంపాదించాలనుకునే వారి బలహీనత నేరగాళ్లకు అవకాశంగా మారుతున్నది. ఆకర్షణీయమైన వడ్డీలు, అధిక లాభాలు ఇప్పిస్తామంటూ నేరగాళ్లు దోపిడీకి తెరదీస్తున్నారు. రూ.లక్షకు నెలకు 30శాతం వడ్డీ, 6 నెలల్లో అసలుతో కలిపి ఇస్తామనగానే నమ్మి బాధితులు మోసపోతున్నారు.

నమ్మిస్తారు.. ముంచేస్తారు..

బాధితులను నమ్మించేందుకు నిందితులు కొన్ని నెలలపాటు వడ్డీలు, లాభాలు రంచన్‌గా ఇస్తారు. ఎక్కువ మంది నిజమేనని నమ్మి తమ బంధువులు, స్నేహితులతో కూడా పెట్టుబడులు పెట్టించడంతోపాటు చిట్టీలు వేయిస్తున్నారు. తమకు డబ్బులు కరెక్ట్‌గా వస్తున్నాయని నకిలీగాళ్ల కంటే బాధితులే ఎక్కువగా ప్రచారం చేయడం నిందితుల జేబులు నింపడానికి ప్రధాన కారణమవుతున్నది. దీనిని నమ్మి కొందరు పెన్షన్ డబ్బులు, బంగారం, పెండ్లిళ్లకు దాచుకున్న సొమ్ము సైతం పెట్టుబడుల రూపంలో పెడుతున్నారు. మరికొందరు తమ అవసరాల నిమిత్తం తమకు నిర్వాహకులు తెలియకున్నా దగ్గరి వారిని నమ్మి అక్కడ పెద్ద పెద్ద చిట్టీలు వేస్తున్నారు. అధిక వడ్డీ వస్తే తమ కేదైనా లాభం జరుగుతుందేమోనన్న ఆశతో నిలువునా మోసపోతున్నారు.

రికవరీ 30 శాతమే..

ఆర్థిక నేరాలకు సంబంధించి కొట్టేసిన డబ్బులతో నేరగాళ్లు ఇతర వ్యాపారాలు చేస్తారు. బినామీల పేరుతో ఆస్తులు కొనుగోలు చేస్తారు. దీంతో సొమ్ము రికవరీ ఉండటం లేదు. 2024లో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,036 కోట్ల ఆర్థిక నేరాలు జరగగా..జప్తు చేసింది కేవలం 324 కోట్లు మాత్రమే. అంటే 30శాతం మాత్రమే రికవరీ చేయగలిగారు.

- నగరానికి చెందిన యూనానీ వైద్యుడు మాదాపూర్‌లోని డికెజెడ్ టెక్నాలజీ, డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని తన స్నేహితుడు చెబితే నమ్మాడు. రూ.12 లక్షలు డిపాజిట్ చేస్తే 24నెలల పాటు నెలకు రూ.1లక్ష చొప్పున లాభం వస్తుందని చెప్పడంతో నమ్మి రూ.8.8లక్షల పెట్టుబడి పెట్టాడు. ఆ తర్వాత తనకు కొన్ని నెలల పాటు లాభం రావడంతో తన కుటుంబసభ్యులు, స్నేహితులతో రూ.1.8కోట్ల పెట్టుబడి పెట్టించాడు. ఆ తర్వాత నెల నుంచి లాభం ఇవ్వకపోవడంతో కంపెనీకి వెళ్లి అడుగుదామని చూస్తే కంపెనీ మూసేసి ఉంది. దీంతో పోలీసులను ఆశ్రయించారు.

ఏటా 10% పెరుగుదల

నగరంలో ఏటా సగటున పది శాతం కంటే ఎక్కువగా ఆర్థిక నేరాలు, చీటింగ్ కేసులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా చిట్టీలు, పెట్టుబడుల మోసాలు మూడింతలు పెరిగాయి. గత మూడేళ్లలో నగరంలో దోపిడీలు, దొంగతనాలు, సొత్తు కోసం హత్య వంటి అన్ని రకాల చోరీల కంటే ఆర్థిక నేరాలే అధికంగా నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆర్థిక నేరాలు, నమ్మకద్రోహం, చిట్టీల వంటి నేరాలు పెరగడం ఆందోళన కలిగిస్తున్నది.

చిట్టీల నిర్వాహకుడిపై కేసు నమోదు

వెంగళరావునగర్: చిట్టీల వ్యాపారంతో చుట్టుపక్కల వారిని నమ్మించి, అధిక వడ్డీల ఆశ చూపి సుమారు రూ.100 కోట్లతో ఉడాయించిన నిర్వాహకుడు పుల్లయ్యపై ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. వందలాది మంది సభ్యులను, పెట్టుబడిదారులను మోసం చేసి పరారైన బీకేగూడ, రవీంద్రానగనర్‌కు చెందిన పుల్లయ్యపై బల్కంపేట, చాణక్యనగర్‌కు చెందిన ఆకుల రాజు ఎస్ఆర్.నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.25 లక్షల చిట్టీ వేసిన రాజు డబ్బు చేతికందే సమయానికి పుల్లయ్య పరార్ కావడంతో గురువారం రాత్రి 9 గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజుతోపాటు ఫిర్యాదుదారుడి ఇంట్లో నివసించే పార్వతీ మల్లేశ్ యాదవ్‌కు రూ.40లక్షలు, గంట రవికి రూ.16లక్షలు, ఎం.రాజశేఖర్‌కు రూ.10లక్షలు, మరొకరికి రూ.8లక్షలు పుల్లయ్య ఇవ్వాల్సి ఉన్నది. రెండు రోజులపాటు పుల్లయ్య ఇంటికి చేరుకున్న వందలాది బాధితులు గురువారం సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు రాజు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. కేసును డీజీపీ కార్యాలయం ద్వారా సీసీఎస్‌కు బదిలీ చేస్తామని పోలీసు అధికారులు తెలిపారు. పుల్లయ్య బాధితులను సీసీఎస్ పోలీసులు పిలిపించి వివరాలు సేకరించనున్నారు.

ఆర్టీఏ అధికారినంటూ డబ్బులు డిమాండ్

మాజీ హోంగార్డు అరెస్ట్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: SSఆర్టీఏ అధికారిని అంటూ రోడ్లపై వెళ్తున్న వాహనాలను ఆపి డబ్బులు డిమాండ్ చేస్తున్న మాజీ హోంగార్డును జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. చింతల్‌బస్తీకి చెందిన కిశోర్‌కుమార్(38) అనే వ్యక్తి గతంలో హోంగార్డుగా రవాణాశాఖ కార్యాలయంలో విధులు నిర్వహించేవాడు. మద్యానికి బానిసై విధి నిర్వహణలో సరిగా చేయకపోవడంతో అతడిని2023లో ఉద్యోగం నుంచి తొలగించారు. అప్పటి నుంచి యూనిఫామ్ ధరించి రోడ్లపై వెళ్తున్న వాహనాలు ఆపడం, వారివద్ద నుంచి డబ్బులు లాగడం మొదలుపెట్టాడు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ సమీపంలో ఓ వాటర్ ట్యాంకర్‌ను ఆపిన కిశోర్ తాను ఆర్టీఏ అధికారిని అంటూ పరిచయం చేసుకున్నాడు. ట్యాంకర్ పేపర్లు చూపాలని ఒత్తిడి తీసుకురావడంతో పాటు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ట్యాంకర్ డ్రైవర్ పవన్ తమ యజమానికి ఫోన్ చేసి చెప్పాడు. యజమాని బావ అక్కడకు చేరుకుని చూడగా.. అతడి ప్రవర్తన అనుమానం కలిగించింది. ఐడీ కార్డు చూపాలని చెప్పగా.. పట్టించుకోకపోగా బెదిరింపులకు దిగాడు. దీంతో డయల్ 100కు ఫోన్ చేయగా.. అక్కడికి చేరుకున్న పోలీసులు కిశోర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ట్యాంకర్ డ్రైవర్ పవన్ ఫిర్యాదు మేరకు మాజీ హోంగార్డు కిశోర్‌పై బీఎన్ఎస్ 308(2) రెడ్‌విత్ 62 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

1.343 కేజీల గంజాయి పట్టివేత

సిటీ బ్యూరో, ఫిబ్రవరి28,(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ బల్కంపేట్ నేచరల్ క్యూర్ ఆస్పత్రి సమీపంలో శుక్రవారం ఎస్‌టీఎఫ్ డీ బృందం దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో సాజన్ కుమార్(34) అనే వ్యక్తి నుంచి 1.343 కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ టీ ఎఫ్ ఎస్సై జ్యోతి తెలిపారు. నిందితుడిని అమీర్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఆమె తెలిపారు.

లైంగిక దాడి కేసు పంజాగుట్ట పీఎస్ కు బదిలీ

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28: రాయదుర్గలో పోలీస్‌స్టేషన్‌లో నమోదైన లైంగిక దాడి కేసును పంజాగుట్ట పీఎస్‌కు బదిలీ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమీర్‌పేటకు చెందిన కటారి వెంకటేశ్(27) రాయదుర్గలోని ఓ షాపింగ్ మాల్‌లో సేల్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అక్కడ పరిచయమైన ఓ బాలికను పెండ్లి చేసుకుంటానని చెప్పి అమీర్‌పేటలోని తన గదికి రప్పించుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అతడిపై రాయదుర్గ పోలీసులు పోక్సో, లైంగిక దాడి కేసులను నమోదు చేశారు. ఇదే కేసులో నిందితుడు రెండు నెలల జైలు శిక్ష కూడా అనుభవించాడు. కాగా, బాలికపై పంజాగుట్ట పీఎస్ పరిధిలో లైంగిక దాడి జరుగగా, అక్కడి పోలీసులు కేసును పంజాగుట్టకు బదిలీ చేశారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఒత్తిడితో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

కొండాపూర్, ఫిబ్రవరి 28: చదువు ఒత్తిడితో ఓ ఇంటర్ విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. నెహ్రూనగర్ లో నివాసం ఉండే ఉడుగుల రాజేశ్వరి కుమారుడు దీక్షిత్ రాజ్(17) చందానగర్ లోని ఈ వశిష్ట కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. కాగా, కొద్దిరోజులుగా ఇంట్లోనే ఉంటూ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఇదిలా ఉండగా.. శనివారం ఉదయం రాజేశ్వరి పనులకు వెళ్లగా దీక్షిత్ రాజ్ కాలేజీకి వెళ్లి హాల్ టికెట్ తెచ్చుకుంటానని చెప్పాడు. రాజేశ్వరి సాయంత్రం ఇంటికి తిరిగి రాగా, డోర్ లాక్ చేసి ఉండటంతో పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా దీక్షిత్ రాజ్ బెడ్రూంలో ఉరేసుకొని ఉన్నాడు. స్థానికుల సాయంతో దీక్షిత్ రాజ్‌ని కిందికి దించగా.. అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్.. యువకుడి అరెస్టు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28: ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఓ యువకుడిని పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన కోయిలి సురేశ్ కుమార్ (25) గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ మెన్స్ హాస్టల్లో ఉంటూ అక్కడే ప్రైవేట్ దవాఖానలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేసి మానేశాడు. గత మూడేండ్లుగా ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడుతున్నాడు. తాజాగా సోమాజిగూడ రాజ్‌భవన్ రోడ్‌లోని మధుశాల బార్ అండ్ రెస్టారెంట్ రెడ్డి బుక్ పేరుతో ఉన్న ఓ బుకీ ద్వారా లింకును తీసుకొని ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నాడు. పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. పోలీసుల విచారణలో ఎన్ఐఏ అధికారినని, ప్రభుత్వ ఉద్యోగాలు పెట్టిస్తానంటూ పలువురి వద్ద ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో డబ్బులు వసూలు చేసి మోసం చేశాడు. అంతేకాకుండా ఆన్‌లైన్ తీన్‌పట్టి, క్యాసినో కార్డ్ గేమ్ సైతం ఆడుతున్నట్లు గుర్తించారు. ఈ మేరకు నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగ విరమణ సహజం

ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు సభలో అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో వివిధ కేటగిరీలలో పనిచేసిన 15 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రిటైర్మెంట్ వీడ్కోలు సభను నిర్వహించి, ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. రిటైర్మెంట్ అనేది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, పదవి విరమణ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని సూచించారు.

సమతుల ఆహారంతోనే రోగ నిరోధక శక్తి

యాంటీ బయోటిక్స్ దష్పభావాలపై అవగాహన ర్యాలీ



సిటీ బ్యూరో, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): సమతుల ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సహజమైన రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చని మన్నా బయోటెక్ సంస్థ ఎండీ డాక్టర్ చత్యుష్య అన్నారు. డాక్టర్ పర్యవేక్షణ లేకుండా యాంటీ బయోటిక్స్ వాడటం మంచిది కాదని, నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చత్యుష్య మాట్లాడుతూ.. పోషక, సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆహారాన్ని ఔషధంగా మలచుకోవాలని పేర్కొన్నారు. సంస్థలోని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొని యాంటీ బయోటిక్స్ అనవసరంగా వాడడాన్ని తగ్గించాలని నినాదాలు చేశారు. వాటి వల్ల కలిగే దష్పభావాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో చిన్న నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ రూపస్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ మునికుమార్, పరిశోధకులు మానస, వినీల, ప్రోగ్రాం మేనేజర్ భరత్‌కుమార్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో మూడు కోర్టులు ప్రారంభం

బండ్లగూడ, ఫిబ్రవరి 28: ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు రాజేంద్రనగర్‌లో మరో మూడు కోర్టులను వర్చువల్ గా ప్రారంభించారు. వివిధ కోర్టుల్లో నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయమూర్తులు ముందడుగు వేశారు. ఇందుకోసం రాజేంద్రనగర్‌లో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ సివిల్ జడ్జి, మూడవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ శుక్రవారం వర్చువల్ గా ప్రారంభించారు. దీంతో రాజేంద్రనగర్‌లో మరో మూడు కోర్టులను ప్రారంభించినట్లయింది.

పీఎంసీ ఛానల్ ఈడీ నవకాంత్ బెయిల్ రద్దు చేయాలి

లైంగిక దాడి బాధితురాలు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బాధితురాలు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 : పీఎంసీ ఛానల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవకాంత్ బెయిల్ రద్దు చేయాలని లైంగిక దాడికి గురైన బాధితురాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో ఆమెకు జరిగిన అన్యాయాన్ని వివరించింది. 2021 జనవరి 1న బంజారాహిల్స్ రోడ్ నంబర్. 10లో పీఎస్ఎస్ఎమ్ మీడియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీఎంసీ యూట్యూబ్ ఛానల్ ఆఫీసులో రిసెప్షనిస్టుగా విధుల్లో చేరానన్నారు. కొద్ది రోజుల తర్వాత ప్రోగ్రాం ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు ఇచ్చారన్నారు. ఛానల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవకాంత్‌తో కలిసి పలువురు ఆధ్యాత్మికవేత్తలు, ఆ అంశాలకు సంబంధించిన ఇంటర్వ్యూలకు వెళ్లేదానని తెలిపారు. 2022 అక్టోబర్ 8న నవకాంత్ ఓ కారులో ఇంటర్వ్యూ కోసం బేగంపేటలోని రాఘవేంద్ర గెస్ట్ హౌస్‌కు తీసుకెళ్లారని తెలిపింది. ఇంటర్వ్యూ చేయాల్సిన వ్యక్తి వస్తాడని సమ యం పడుతుందని అక్కడే కూర్చోబెట్టాడన్నారు. సాయంత్రం తాను వేచి ఉన్న గదికి వచ్చిన నవకాంత్ బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడని వాపోయింది. సాయంత్రం 7 గంటలకు తాగునీరు ఇచ్చి తనను పెండ్లి చేసుకుంటానని చెప్పి వెళ్లిపోయాడన్నారు. దీంతో అతని మాటలు నమ్మి ఎవరికీ ఈ విషయాన్ని చెప్పలేదన్నారు. ఆ తర్వాత తరచూ తనను ఆఫీసు నుంచి ఇంటికి కారులో దించేవాడని, ఆదివారాలు సైతం ఆఫీసుకు రమ్మనేవాడని, ఎవరూ లేని సమయంలో పలుసార్లు లైంగికంగా వాడుకున్నాడని వాపోయింది. రోజులు గడిచినా పెండ్లి ప్రస్తావన రాకపోవడంతో నిలదీశానని చెప్పింది. దీంతో గత ఏడాది జూన్ 10న ఆఫీసులో పనిచేసే నటరాజ్ అనే వ్యక్తితో కలిసి కారులో కేబీఆర్ పార్క్‌కు తీసుకెళ్లి అక్కడ పెండ్లి చేసుకునే ఉద్దేశం లేదని తనకు చెప్పాడన్నారు. ప్రశ్నించడంతో తీవ్రంగా కొట్టాడన్నారు. నవకాంత్‌కు అప్పటికే వివాహం జరిగినట్లు తనకు తెలిసిందని,దీంతో పీఎంసీ కార్యాలయంలోనే అందరి ముందు నిలదీశానని, అక్కడే ఉన్న ఛానల్ యాంకర్ ప్రొడ్యూసర్, అతడి స్నేహితురాలైన మిట్టపల్లి రజిత పోలీసులు, మీడియాకు చెబితే తనపై లైంగిక దాడి జరిపినప్పటి వీడియోలు, ఫొటోలు తమ వద్ద ఉన్నాయని, వాటిని బయట పెడతామంటూ బెదిరించారన్నారు. అయినా గత ఏడాది డిసెంబర్ 16న పోలీసులకు ఫిర్యాదు చేయగా.. నిందితుడిపై 376, 341, 506, 323 రెడ్ విత్ 34సెక్షన్ల కింద(ఎఫ్ఐఆర్ నం. 1154/2024) కేసులు నమోదు చేశారన్నారు. నిందితుడు బెయిల్‌పై వచ్చి బయట తిరుగుతున్నాడు. ఇప్పటికే కమిషనర్, డీసీపీలను కలిశానని, సరైన స్పందన లేదన్నారు. తన వీడియోలు, ఫొటోలు ఉన్నాయని చెబుతున్నా అతడి ఫోను సైతం సీజఖ చేయలేదన్నారు. తక్షణమే నవకాంత్ బెయిల్ రద్దు చేయాలని, సీఎం స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

TOURS & TRAVELS

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); పిడ్జీ: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. NT-327495

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

PLOT FOR SALE

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★DTCP/RERA Approved ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ విల్లా ప్లాట్స్ 15 + ఎమినిటీస్ 40 ఎకరా.. లాంచింగ్ ఆఫర్ Rs. 9,999/-, చిన్న కందుకూరు, నియర్ యాదాద్రి. కాంటాక్ట్ నెంబర్: 6304274859. NT-326649

★ఘటకేసర్ @ ఔషాపూర్, AIIMS హాస్పిటల్ మరియు బీబీ నగర్ వద్ద HMDA Plots & కమర్షియల్ Plots గజం: 12,999/- రూపాయలకు కలవు. Ph: 9704695889. NT-330555

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర॥ 9396882299. NT-329051

★ORR Exit No: 10, నాగోల్, పసుమాముల, తారామతిపేట్‌